## సింగరేణి ఓసీపీ-1కు అరుదైన గుర్తింపు

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 21: ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-1 ప్రాజెక్టుకు అరుదైన గుర్తింపు లభించింది. సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సాంకేతిక పరిజ్ఞానం, పరివర్తన విషయంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నుంచి ఉత్తమ పురస్కారం లభించింది. బొగ్గు గనుల శాఖ పని తీరుపై కేంద్ర ప్రభుత్వం అందచేసే అత్యుత్తమ పురస్కారం రామగుండం రీజియన్ పరిధిలోని ఓసీపీ-1 ప్రాజెక్టుకు దక్కడం విశేషం న్యూఢిల్లీలో ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ ఈ అవార్డును అందుకున్నారు.

## అయోడిన్ లోపాన్ని అరికట్టాలి

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 21 : ప్రజలు అయోడిన్ లోపాన్ని అరికట్టి, వ్యాధుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్ సూచించారు.. సోమవారం 'ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ' దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఆర్ రాజమౌళి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణి గణేశన్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మధుసూదన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సన్మానం

రామగిరి, అక్టోబర్ 21: సింగరేణి కార్పొరేట్ సర్వే విభాగంలో జనరల్ మేనేజర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందనున్న జైనుల్లాబద్దీన్‌ను ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి సన్మానించారు. ఎస్‌వోటు జీఎం రఘుపతి, సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఇంజనీర్ యాదయ్య, పీఓ రమేష్, అధికారులు చంద్రశేఖర్, రాజారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, కళ్యాణ్‌చక్రవర్తి, రాజేంద్ర ప్రసాద్, గుర్రం శ్రీహరి, శ్యామల, రాజేశ్వరి తదితరులున్నారు.

## పశువైద్య శిబిరం

ఎలిగేడు, అక్టోబర్ 21 : ముప్పిరితోటలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 143 పశువులకు వ్యాధినిరోదక టీకాలు వేశామని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ తెలిపారు

## ఎమ్మెల్సీగా గెలిపించాలి

మంథని, అక్టోబర్ 21: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిని ఉపాధ్యాయులంతా భారీ మెజార్టీతో గెలిపించాలని పీఆర్‌టీయూటీఎస్ నాయకులు కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్, నాయకులు కుమార్, మహేష్, కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు పరంజ్యోతి, వరలక్ష్మి, మాధవి, భరత్‌రెడ్డి, శేషాద్రి ,శ్రీకాంత్, విజయ్‌కుమార్, కేశవులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి, అక్టోబర్21: పెద్దపల్లి రైల్వే హమాలీస్ కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్‌రెడ్డి స్మారకార్థం పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలోని హమాలీ గూడ్స్ షెడ్ కార్యాలయంలో కరీంనగర్ శివ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య నిర్వహించారు. హమాలీ కార్మికులకు వైద్య పరీక్షలు చేసిన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కంది మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది, సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్, డైరెక్టర్లు సీహెచ్ మోహన్, సీహెచ్ శ్రీశైలం, పాలేటి వెంకటేశ్, దాగేటి రవి, నాయకులు తోకల సతీశ్, దాగటి రమేశ్, తోకల వెంకటేశ్, పోసాని రమేశ్, బూరం భాను, బత్తుల శ్రీకాంత్, శ్రీరాముల ప్రశాంత్, సలేంద్ర రాజు పాల్గొన్నారు.


















